
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక





సంపుటి : 1 సంచిక : 261 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 2 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 261 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 2 August 2024 PAGES : 8 PRICE : 5/-

## లెబనాన్‌ను వీడండి...


- భారత్ నుంచి ఇక్కడికి ఎవరూ రాకండి
- రాయబార కార్యాలయం హెచ్చరిక
- అత్యవసరంగా లెబనాన్‌లో ఉండాల్సి వస్తే జాగ్రత్తగా ఉండాలని సూచన
- పశ్చిమాసియా తాజా పరిస్థితుల నేపథ్యంలో హెచ్చరికలు
- అవసరమైతే బీరుట్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచన



## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

- రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం ఉంటుందన్న సుప్రీంకోర్టు
- విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఉపవర్గీకరణ సమంజసమేనని వెల్లడి
- 6:1 మెజారిటీతో ఉపవర్గీకరణకు మద్దతు పలికిన సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం
- వ్యతిరేకించిన జస్టిస్ బేలా త్రివేది






## కాంగ్రెస్ హయాంలో ఒక్క కిలోమీటర్‌కూ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేయలేదు

- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్
- ప్రయాణీకుల భద్రతను గాలికొదిలేసిన వారు ఇప్పుడు సభలో అరుపులతో గందరగోళం సృష్టిస్తున్నారు
- మమతా బెనర్జీ రైల్వే మంత్రిగా పనిచేసిన సమయంలో రైలు ప్రమాదాలు 0.24 శాతం నుంచి 0.19 శాతానికి తగ్గాయి

# నీరు ఉంటే సంపద సృష్టిస్తాం

- వైసీపీ పాలనలో రాయలసీమ రాళ్ల సీమగా మారింది
- సంపద ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది
- దీని వల్ల పేదరికం పోతుంది
- యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాం
- జగన్ పాలనలో భయంతో బతికారు..



నంద్యాల

శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం నాడు శ్రీశైలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం, జల హారతి ఇవ్వడం సంతోషమని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే తెలుగు - మిగతా3లో



## జగన్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం

- మంత్రి నిమ్మల రామానాయుడు
- ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమకు అత్యంత కీలకమైన ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు
- శ్రీశైలం డ్యామ్ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని గతంలో డ్యామ్ సేఫ్టీ కమిటీ నిపుణులు పాండ్యా అప్పటి ప్రభుత్వానికి తెలిపారు
- శ్రీశైలం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడమంటే రాయలసీమను నిర్లక్ష్యం చేయడమే

## చర్యలు తప్పవు



- టీడీఆర్ వ్యవహారంలో చాలా అవకతవకలు..
- ఈ రోజు 76 పెండిగ్ అనుమతుల్లో 50 క్లియర్ చేశాం
- అన్ని అనుమతులు ఉండి జాప్యం చేస్తున్న పనులను సత్వరమే పరిష్కరిస్తున్నాం
- టౌన్ ప్లానింగ్‌లో శాఖ జాప్యం ఉంది.. ఇక అటువంటి పరిస్థితి ఉండదు
- పురపాలక శాఖ మంత్రి నారాయణ

నెల్లూరు

టౌన్ ప్లానింగ్‌లో స్పెషల్ డ్రైవ్ నిత్యం కొనసాగుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. అన్ని అనుమతులు ఉండి నిర్మాణానికి నోచుకోని పెండింగ్ పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ రోజు 76 పెండింగ్ అనుమతుల్లో 50 క్లియర్ చేశామన్నారు. అన్ని అనుమతులు ఉండి జాప్యం చేస్తున్న పనులను సత్వరమే పరిష్కరిస్తున్నామని వివరించారు. రాష్ట్ర స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. ఎల్లుండి విశాఖపట్నంలో టౌన్ ప్లానింగ్‌పై స్పెషల్ డ్రైవ్ ఉంటుందని చెప్పారు. గురువారం నాడు మంత్రి నారాయణ నెల్లూరులో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. - మిగతా3లో



## భూమి.. ఇల్లు.. పెన్షన్

- గుండుమలలో లబ్ధిదారులకు వరాలు
- అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు

గుండుమల

పెన్షన్ దారుల కష్టాలు విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రామన్నకు భూమితో పాటు, వారి బిడ్డలకు ఉపాధి కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఓబులమ్మ అనే వితంతు మహిళకు ఇల్లు కూడా కట్టించి ఇస్తామని చెబుతూ ఆ మేరకు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మడకశిర మండలంలోని గుండుమలలో - మిగతా3లో

### పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

## ప్రజలకు చేరువైంది

- పెన్షన్ల పంపిణీపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు అని అన్నారు.
- గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ



అమరావతి

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. పంపిణీ దాదాపు పూర్తి కావొచ్చింది. పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ. 2737.4 కోట్ల మొత్తాన్ని ఇవాళ (గురువారం) ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు - మిగతా3లో



## కొనసాగుతున్న వరద ప్రవాహం...

- నిండుకుండలా శ్రీశైలం జలాశయం
- కృష్ణా నది పరీవాహక ప్రాంతాల నుంచి భారీగా వరద
- 10 గేట్లను ఎత్తి నీటి విడుదల
- ఇన్ ఫ్లో 3.42 లక్షల క్యూసెక్కులు... ఔట్ ఫ్లో 3.17 లక్షల క్యూసెక్కులు

# రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ

**రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ**

**పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

మధ్యాహ్నం 12.30 గంటలకు 91.83 శాతం పంపిణీ పూర్తి ఏపీలో రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఉదయం పెన్షన్ల పంపిణీ ప్రారంభమైన రెండున్నర గంటల వ్యవధిలోనే 63 శాతం పూర్తవగా, మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతానికి 91.83 శాతం పంపిణీ పూర్తయిందని అధికారులు తెలిపారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉదయం ఆరు గంటల నుండే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజే 96 శాతం పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్దేశించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇళ్ల వద్దనే పింఛన్ల పంపిణీ చేసే విషయాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పెన్షన్ల పంపిణీని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వేగంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజుల్లోనే 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి 59,56,439 మందికి (91.83 శాతం) రూ.2513.65 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు , కలెక్టర్ లు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇవాళ పింఛన్ల పంపిణీలో పాల్గొననున్నారు. అనంతపురం జిల్లా గుండుమల గ్రామం వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని పింఛన్ల పంపిణీ తీరుపై లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. కాగా, గత నెలలో పెరిగిన పెండింగ్ పెన్షన్ తో కలిపి రూ.7వేల చొప్పున పంపిణీ చేసిన ప్రభుత్వం.. ఈ నెల నుండి రూ.4 వేల పింఛన్ పంపిణీ చేస్తోంది. పెరిగిన పెన్షన్ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల పంపిణీపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఒకటో తేదీ తెల్లవారున ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న వితంతువులు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే మాకు ఆశీస్సులు అని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాది మంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానం అని లోకేశ్ ట్వీట్ చేశారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రజలకు చేరువైంది

-మొదటిపేజీ తరువాయి

అందించారని చెప్పారు.

పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రజలకు చేరువైందని వ్యాఖ్యానించారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు అని అన్నారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియాకు ఆయన స్పందించారు.

**స్వప్నిల్ కుశాలెకు అభినందనలు**

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన షూటర్ స్విప్నల్ కుశాలెకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినంందనలు తెలిపారు. " మన దేశానికి మరో పతకం దక్కడం సంతోషాన్ని కలిగించింది. 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్యం సాధించిన యువ షూటర్ స్వప్నిల్ కుశాలెకు హృదయపూర్వక అభినందనలు. ఈ



ఒలింపిక్స్ లో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

**పెన్షన్ పంపిణీ మంత్రి లోకేశ్ హర్షం**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేకువజామునే మొదలైంది. ఎమ్మెల్యేలు, అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. విజయవంతంగా పెన్షన్ల పంపిణీపై విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒకటో తేదీన తెల్లవారి 6 గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే తమ కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే తమకు ఆశీస్సులు అని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం... ప్రజా సంక్షేమ ప్రభుత్వం: నాగబాబు

కూటమి ప్రభుత్వం... ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని జనసేన నేత నాగబాబు అన్నారు. సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అమలు చేస్తామని ఆయన చెప్పారు. పిఠాపురంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు, పీ.హరిప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి నాగబాబు పెన్షన్లు అందజేశారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ వెల్లడించింది.

# జగన్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం..

నంద్యాల: జగన్ ప్రభుత్వంలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఈ వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్‌లో అత్యధిక శాతం కేటాయించిందని తెలిపారు. ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమకు అత్యంత కీలకమైన ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు అని వివరించారు. శ్రీశైలం డ్యామ్ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని గతంలో డ్యామ్ సేఫ్టీ కమిటీ నిపుణులు పాండ్యా అప్పటి ప్రభుత్వానికి తెలిపారని గుర్తుచేశారు.

**రాయలసీమను నిర్లక్ష్యం చేశారు..**

శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ అధ్యాయనానికి బడ్జెట్ కేటాయించాలని నిపుణులు కోరారని చెప్పారు. అయితే జగన్ ప్రభుత్వం రూ. 16 కోట్లు కేటాయించలేకపోయిందని మండిపడ్డారు. శ్రీశైలం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడమంటే రాయలసీమను నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. సోమశిల ప్రాజెక్టు యాప్రాన్ కూడా దెబ్బతిందని ఇంజనీర్లకు చెప్పామన్నారు. యాప్రన్ పనులు చేయకపోతే సోమశిల ప్రాజెక్టు భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ వల్ల నష్టం జరగకుండా భద్రతకు చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

**శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తాం: సీఎం**



**చంద్రబాబు**


మరోవైపు.. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%జవీ చీఝతీఝ జష్ట్రుఅనతీఝఝఎబ చీఝఅనబ%) తెలిపారు. గురువారం నాడు శ్రీశైలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం, జల హారతి ఇవ్వడం సంతోషమని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

**జగన్ పాలనలో భయంతో బతికారు..**

"రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే తెలుగు గంగ నుంచి చెన్నైకి నీళ్లు తీసుకెళ్లాలని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాను. కానీ మాజీ సీఎం జగన్ కేవలం రూ. 2వేల 11 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. జగన్ పాలనలో జనం భయంతో బతికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనం స్వేచ్ఛగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చాను. కానీ ఖజానా ఖాళీ అయింది. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండుతాయి. వరద నీరు సముద్రం లో కలవకుండా ప్రాజెక్టులకు తరలించేలా ప్రణాళికలు రూపొందించి రాయలసీమను రత్నాల సీమ చేస్తా.. ఇది సాధ్యం. వైసీపీ పాలనలో రాయలసీమ రాళ్ల సీమగా మారింది. నీరు ఉంటే సంపద సృష్టిస్తాం. సంపద ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దీని వల్ల పేదరికం పోతుంది. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# కుప్పంలో వైసీపీ ఖాళీ

**తిరుపతి :** ఓటమి తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. కీలక నియోజకవర్గాల్లో ఇంచార్జులు పత్తా లేకండా పోవడంతో ద్వితీయ శ్రేణి నేతలు ఇబ్బంది పడుతున్నారు. కుప్పంలో ఐదేళ్ల పాటు హవా చెలాయించి గత ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన భరత్ పార్టీని పట్టించుకోవడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి ఆయన కుప్పం రాలేదు. జగన్ తో పాటు ఢిల్లీ ధర్నాకు వెళ్లారు కానీ.. కుప్పంకు మాత్రం రావడం లేదు. హైదరాబాద్‌లోనే గడుపుతున్నారు. వైసీపీ హయాంలో కుప్పంలో జరిగిన అనేక అరాచకాలకు భరతే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. చంద్రబాబుపై రాళ్ల దాడితో పాటు టీడీపీ కార్యకర్తలపై దాడులు సహా ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణం టీడీపీ విజయం సాధించిన వెంటనే భరత్ కుప్పం నుంచి వెళ్లిపోయారు. ఆయన అండగా ఉంటారని భావించిన క్యాడర్ .. ఆయన కనిపించకపోవడంతో చాలా మంది అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చంద్రబాబుపై బాంబులేస్తామని.. లేపేస్తామని బెదిరించిన కొంత మంది నేతలు కుప్పంలో కనిపించి చాలా కాలం అయింది. ఇలా ముఖ్యనేతలంతా కుప్పం బయట



అజ్ఞాతంలో ఉండటంతో.. పార్టీని పట్టించుకునేవారు లేకుండా పోయారు. తాజాగా కుప్పం నియోజకవర్గ స్థాయి కార్యాలయాన్ని వేరే హోటల్‌కు అద్దెకు ఇచ్చేశారు. ఇప్పుడు వైసీపీ కార్యాలయంలో చిన్న హోటల్ నడుపుతున్నారు. ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇతర పార్టీల నేతల్ని చేర్చుకునే విషయంలో టీడీపీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూండటంతో అందర్నీ చేర్చుకోవడం లేదు. తాజాగా చంద్రబాబు సమక్షంలో ఐదుగురు కుప్పం కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. మరికొంత మంది ఎంపీటీసీలు చేరారు. టీడీపీలో చేరేందుకు కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కూడా సిద్ధమయ్యారు. కానీ ఆయన అధికారంలో ఉన్నప్పు? టీడీపీ నేతలపై దాడులకు పాల్పడ్డారని ఆయనను చేర్చుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆయన ఆస్పత్రిపైనే కుప్పం టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. దాంతో చేరికల కార్యక్రమం ఆగిపోయింది. కుప్పం లో చంద్రబాబు తరుపున ఎమ్మెల్సీ శ్రీకాంత్ పార్టీ వ్యవహారాలు చక్క బెడుతున్నారు. వచ్చే కొద్ది రోజుల్లో వైసీపీ మొత్తం ఖాళీ అయిపోతుందని ఆయన చెబుతున్నారు. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించారన్నారు. హంద్రీనీవా కాలు ద్వారా వచ్చే నీటిని నిలువ చేయడానికి రూ.500 కోట్లతో రిజర్వాయర్లు నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. . కుప్పంలో 2000 ఎకరాలతో సెజ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన 40 రోజుల్లోనే కుప్పం అభివృద్ధికి చంద్రబాబు నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఎవరైతే తటస్తులుగా ఉండి కుప్పం అభివృద్ధిని కోరుకుంటున్నారో వారందరినీ టీడీపీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు.

## కొనసాగుతున్న వరద ప్రవాహం...



ఎగువ కృష్ణా నది పరీవాహక ప్రాంతాల నుండి శ్రీశైలం రిజర్వాయర్ కు వరద ఉద్ధృతి కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుండి వరద ప్రవాహం పెరగడంతో శ్రీశైలం డ్యామ్ వద్ద పది గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇవాళ ఇన్ ఫ్లో 3,42,026 క్యూసెక్కులు ఉండగా... స్పిల్ వే ద్వారా 3,17,940 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 884.5 అడుగులుగా నమోదైంది. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 212.91(98.66 శాతం) ఉంది. ఎగువ నుండి భారీగా వరద ప్రవాహం చేరడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తొంది. మరో పక్క శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 60 వేల క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 25 వేల క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## నీరు ఉంటే సంపద సృష్టిస్తాం

-మొదటిపేజీ తరువాయి

గంగ నుంచి చెన్నైకి నీళ్లు తీసుకెళ్లాలని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాను. కానీ మాజీ సీఎం జగన్ కేవలం రూ. 2వేల 11 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. జగన్ పాలనలో జనం భయంతో బతికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనం స్వేచ్ఛగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చాను. కానీ ఖజానా ఖాళీ అయింది. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండుతాయి. వరద నీరు సముద్రంలో కలవకుండా ప్రాజెక్టులకు తరలించేలా ప్రణాళికలు రూపొందించి రాయలసీమను రత్నాల సీమ చేస్తా.. ఇది సాధ్యం. వైసీపీ పాలనలో రాయలసీమ రాళ్ల సీమగా మారింది. నీరు ఉంటే సంపద సృష్టిస్తాం. సంపద ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దీని వల్ల పేదరికం పోతుంది. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

యువతకు స్కిల్స్ నేర్పిస్తాం

"శ్రీశైలం మండలం యువత అమెరికాలో ఉద్యోగం పొందేలా స్కిల్స్ నేర్పిస్తాం. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సమర్థించింది. సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం. 2024 ఎన్నికల్లో టికెట్ల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. ఈ ప్రభుత్వం అందరిది. అందరికీ న్యాయం జరగాలి. జీరో పావర్టీ కింద ఉన్నపేదలను పైకి తీసుకు రావడమే నా లక్ష్యం. రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. దోచుకోవడం, దాచుకోవడం, విధ్వంసం చేయడం వైసీపీ నైజం. రెండు నెలల్లో ఏమి చేశారని వైసీపీ అంటోంది. నేనేమి చేశానో ప్రజలకు తెలుసు. సిద్దేశ్వరం దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## భూమి.. ఇల్లు.. పెన్షన్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథక నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల కుటుంబ ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్ట పర్తి ఆర్డీఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తప్పవు



-మొదటిపేజీ తరువాయి

అనంతరం సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. టౌన్ ప్లానింగ్‌లో సాంకేతిక సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. 2014 లో దేశంలో మొదటి సారి టీడీపీ ప్రభుత్వం ఆన్‌లైన్ వ్యవస్థ తీసుకొచ్చిందని గుర్తుచేశారు. టౌన్ ప్లానింగ్‌లో శాఖ జాప్యం ఉంది.. ఇక అటువంటి పరిస్థితి ఉండదని చెప్పారు. పురసేవ కార్యక్రమం త్వరలో పునఃప్రారంభం చేస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీఆర్ వ్యవహారంలో చాలా అవకతవకలు జరిగాయని,, చర్యలు తప్పవని హెచ్చరించారు. టీడీఆర్ అవకతవకలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కార్పొరేషన్‌లో సంతకాల ఫోర్జరీ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తుచేశారు. కార్పొరేషన్ కమిషనర్ల సంతకాలు ఫోర్జరీ వ్యవహారంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. 2014 నుంచి 2019 వరకు టిడ్కో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికందరికి ఇళ్లు అందిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

**వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు: యనమల**

మరోవైపు.. వైసీపీ నేతలు అవగాహనా రాహిత్యంతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌పై విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు (%ఝఅఝఝశ్రీఝ =ఝఝనతీఅంష్ట్రఅబనబ%) విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక అరాచకత్వం వల్లనే ఈ ఆర్డినెన్స్ తీసుకురావాల్సి వచ్చిందని చెప్పారు. ఐదేళ్లు పన్నులు, ఛార్జీల రూపంలో ఒక్కో కుటుంబంపై రూ.7 లక్షల మేర భారం విధించి ప్రజల రక్తాన్ని వైసీపీ పాలకులు పీల్చి లక్షల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలను, సహజ వనరులను దోచేసి రూ.19 వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు.

**జగన్ పాలనలో వ్యయం తగ్గింది..**

2014-19 మధ్య %+ూణూ% 13.5% కాగా, 2019-24 మధ్య అది 10. 5 శాతానికి పడిపోయింది. 2014-19తో పోలిస్తే మూలధన వ్యయం జగన్ పాలనలో 60% తగ్గిందని తెలిపారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం తెలంగాణతో పోలిస్తే ఏపీకి 3.66% అధికంగా ఉండేదని అన్నారు. అలాంటిది జగన్ రెడ్డి పరిపాలన వల్ల ఏపీ కంటే తెలంగాణాకు 31.65% పెరిగిందని చెప్పారు. బడ్జెట్‌లో లేని అప్పులు, పెండింగ్ బిల్లులు, కార్పొరేషన్ ద్వారా అప్పులు వంటి విషయాలను ప్రజలకు తెలియకుండా చేసింది వైసీపీ నేతలు కాదా..? అని ప్రశ్నించారు. లక్షల కోట్లు అప్పులు చేసి ఐదేళ్లలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా జగన్ ప్రభుత్వం పూర్తి చేయలేదని మండిపడ్డారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియామకంపై ముఖ్యమంత్రికి మాగుంట కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)
30-04-2025 వరకు పదవీ కాలం గల 15 మంది సభ్యులు గల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎన్నికలలో మొదట 19 నామినేషన్లు వచ్చాయి. తదుపరి ఎన్నిక నుంచి నలుగురు ఉపసంహరించుకోవడంతో 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా నియమించబడ్డారు. అందులో నామినేషన్ వేసిన తాను సదరు కమిటీ సభ్యులుగా నియమించబడ్డాను. ఈ కమిటీ సభ్యులుగా తనను నియమింపజేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేదే ఎన్‌డీఏ ప్రభుత్వం

## సంక్షేమం అభివృద్ధి సామాజిక భద్రత ప్రభుత్వ ప్రాధాన్యాలు
## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 1)
ప్రజల ఆకాంక్షలు అభివృద్ధి సంక్షేమం, సామాజిక భద్రత ఎన్‌డీఏ ప్రభుత్వ ప్రాధాన్యతని దానిలో భాగంగానే రికార్డు స్థాయిలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సామాజిక భద్రత పింఛన్‌ల పంపిణీలో భాగంగా ఆయన కొండపి నియోజకవర్గం పాకల గ్రామ పంచాయితీలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాకల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సైకం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. పింఛన్‌ల పంపిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చడం లో భాగంగా పింఛన్‌లు నాలుగు వేలకు పెంచడం






జరిగిందని, పెంచిన మేరకు ఇంటింటికి వెళ్లి లబ్ధి దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలుగు దేశం వస్తే సామాజిక భద్రత పింఛన్‌లు సకాలంలో ఇవ్వలేదని చేస్తున్న తప్పుడు ప్రచారానికి పింఛన్‌లు లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి అందజేస్తుంటే దిమ్మతిరుగుతుందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆరు హామీలు అమలులో చిత్తశుద్ధితో ముందుకు సాగుతుం దన్నారు. విధ్వంసం నాటి ప్రభుత్వ, వైసీపీ నినాదం అయితే అభివృద్ధి సంక్షేమం సామాజిక భద్రత ఎన్‌డీఏ నినాదం అన్నారు. పాఠశాలలో తరగతి గదులు, విద్యార్థుల వంట గదులు, మరుగు దొడ్లు, లేకుండా పోవడమేనా వారు చెప్పిన నాడు నేడా అని మంత్రి ప్రశ్నించారు. (తరువాయి 4లో...)

# సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యం

## మూతపడిన పాఠశాలను తెరిచిన మంత్రి డోలా
## సుందరనగర్ ప్రాంత పేద పిల్లలకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాల
## నాటి ప్రభుత్వం మూసి వేసిన ప్రాంతంలో తిరిగి తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 1)
పట్టుదల, సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యం అంటూ కొండపి నియోజకవర్గం సింగరాయకొండ గ్రామ పంచాయతీ సుందర నగర్‌లో నాటి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ద్రవ్య సహాయం పొంది విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను తరలించి మూసి వేసిన ఎయిడెడ్ పాఠశాల స్థానంలో తిరిగి ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మేజర్ గ్రామ పంచాయితీ లో సుందర నగర్ ప్రాంతం ఎస్సీ, ఎస్టీలు ఉండే ప్రాంతం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లేక పోవడంతో బాల,బాలికలు ప్రాథమిక విద్యావకాశాలు పొందలేక పొరుగు పంచాయితీలకు, ఈ గ్రామ పంచాయితీలోని సుదూర ప్రాంతాల్లో ఉండే పాఠశాలలకు పోవాల్సి వస్తుందని దానితో విద్యావకాశాలు దూరం అవుతున్నారు. గత ప్రభుత్వంలో మండల విద్యాశాఖ నివేదిక ఎయిడెడ్ పాఠశాల నిర్వాహకుల చర్యలతో పాఠశాల మూత పడింది. పాఠశాల మూత పడడంతో మూత పడిన పాఠశాలలో ప్రభుత్వ ద్రవ్య సహాయం పొందుతున్న ఉపాధ్యాయులను పొరుగు పాఠశాలలకు బదిలీ చేశారు. అది మొదలు ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల అవసరం ఉందని, పేద పిల్లలు ప్రభుత్వ పథకాలు, విద్యావకాశాలు కోల్పోతున్నారని అధికారుల దృష్టికి పోవడం జరిగింది. అయితే గత ప్రభుత్వ హయాంలో అడుగు ముందుకు పడలేదు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం, విద్యావకాశాలు మెరుగు పరిచేందుకు తీసుకుంటున్న చొరవలో భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేక దృష్టి సారించారు. సంకల్పం ఉంటే సాధ్యం కానిది లేదని సింగరాయకొండ కి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉన్న సామాజిక సేవాభావాన్ని కదిలించి వారి సహకారంతో నాడు మూత పడిన ఎయిడెడ్ పాఠశాల స్థలాన్ని తెలుగు దేశం శ్రేణులు ధర చెల్లించి మండల పరిషత్ పాఠశాల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. దానిలో భాగంగా తాత్కాలిక గదులను ఏర్పాటు చేసి అన్ని వసతులతో పాఠశాల నిర్మాణం చేపట్టాలని బుధవారం ఆయన స్వయంగా పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణానికి చేపట్టాల్సిన అవసరమైన (తరువాయి 4లో...)

# ఢిల్లీ వెళ్లిన ఎమ్మెల్యే ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 1)
ఎన్నికలకు ముందు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తన సొంత అజెండాను ప్రకటించారు. ఆ పనులను కేంద్ర ప్రభుత్వం ద్వారా సాధించుకునేందుకు గురువారం సాయంత్రం డాక్టర్ ఉగ్ర ఢిల్లీ పయనమయ్యారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నాన్ లోకల్ అని అందువలనే కనిగిరి అభివృద్ధిని పట్టించుకోకుండా రాజకీయ వ్యాపారం చేశారని కనిగిరి ప్రజలు గగ్గోలు పెట్టారు. గత ఐదేళ్ళలో కనిగిరిలో అభివృద్ధే జరగకపోవడంతో స్థానికుడైన తనను గెలిపిస్తే ప్రధాన సమస్యలైన ట్రిపుల్ ఐటి నిర్మాణం, నిమ్జ్, ఇంటింటికి కుళాయి, రైల్వే లైను, వెలిగొండ ప్రాజెక్టు ను సాధిస్తానని ఎన్నికలకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. ట్రిపుల్ ఐటి, నిమ్జ్, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నీటి కుళాయి ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంది. ఆ మూడు పనులకు సంబంధించి కేంద్ర మంత్రులు, సంబంధిత కేంద్ర అధికారులను కలిసి నిధుల విడుదల చేయించుకునేందుకు ఢిల్లీ వెళ్ళినట్లు ఆయన అనుచరులు తెలిపారు. రైల్వే లైను పనులు త్వరితగతిన జరిగేందుకు భూసేకరణ విషయంలో రైతులు సహకరించాలని గత ఆదివారం ఆర్డీఓ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాదిలోనే కనిగిరి వరకు రైలు వచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ట్రిపుల్ ఐటి, నిమ్జ్ కు నిధులు రాబట్టగలిగితే వేల మందికి ఉపాధి దొరకనుంది. గత టీడీపీ హయాంలో ట్రిపుల్ ఐటికి అప్పటి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయగా మాజీ ఎమ్మెల్యే బుర్రా ట్రిపుల్ ఐటి శంకుస్థాపనకు సిఎం జగన్మోహన్‌రెడ్డి వస్తున్నాడని పేపర్ ప్రకటనలు ఇవ్వడం తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదు. కనిగిరిలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. వాడుక నీరు కూడా ప్రజలు కొనుగోలు చేయాల్సిన దుస్థితి కనిగిరిలో నెలకొంది. ఈ పరిస్థితుల్లో శాశ్వత పరిష్కారానికై కేంద్ర ప్రభుత్వం ద్వారా జల జీవన్ మిషన్ నిధులను అధికంగా రాబట్టేందుకే ఢిల్లీకి వెళ్లారు. ఈ పనులకు సంబంధించి డిపిఆర్ లతో ఎమ్మెల్యే ఉగ్ర శుక్ర, శనివారాలు సంబంధిత కేంద్ర మంత్రులు, అధికారులను కలవనున్నారు.

# రాజధాని నిర్మాణానికి దివ్యాగుండి ఆర్థిక సాయం



రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి రూ.3 వేలు అందించిన చీర్ల బాబు యాదవ్

4

# వర్ల రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 1)
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య జన్మదిన సందర్భంగా (తరువాయి 4లో...)



# డిమాండ్ కు తగ్గట్లు విద్యుత్ ఉత్పత్తి చేయండి

## జెన్‌కో అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం
## శ్రీశైలంలో హైడెల్ విద్యుత్ కేంద్రం సందర్శన అనంతరం అధికారులతో మంత్రి సమీక్ష

(షణ్ముఖ వెలుగు, శ్రీశైలం, ఆగస్టు 1)
శ్రీశైలం హైడెల్ పవర్ ప్రాజెక్టు ద్వారా డిమాండ్ కు తగ్గట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేయాలని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునే సౌలభ్యం ఉందని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం కుడి హైడెల్ పవర్ కేంద్రాన్ని సందర్శించి జన్కో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఒక్క జులై నెలలోనే 100 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని అధికారులు వివరించారు. 7 యూనిట్ల ద్వారా రోజుకు ఎన్ని యూనిట్లు ఉత్పత్తి అవుతోందని అధికారులను అడగ్గా 7 యూనిట్ల ద్వారా రోజుకు 15 నుండి 16 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి (తరువాయి 4లో...)



## సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యం



సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరితగతిన పాఠశాల గదులు, భోజన సౌకర్యం కొరకు అవసరమైన షెడ్ నిర్మాణం పూర్తి చేయాలని పిల్లలకు విద్యావకాశాలు అందుబాటులోకి తేవాలని నిర్వాహకులకు సూచించారు. మంత్రి వెంట పార్టీ శ్రేణులు చీమకుర్తి కృష్ణ చైతన్య, మించల బ్రహ్మయ్య, చంటి, రామారావు, మాజీ సర్పంచ్ సందాని బాషా, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేదే ఎన్‌డీఏ ప్రభుత్వం



ఈ సందర్భంగా ఆయన వెంట ఒంగోలు ఆర్డీవో, సింగరాయకొండ మండల అధికారులు, టీడీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త అడక స్వాములు, సింగరాయకొండ మండల, పాకల గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణానికి దివ్యాగుండి ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

రాజధాని నిర్మాణానికి ఓ దివ్యాగుడు ఆర్థిక సాయం అందించారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పెన్షన్ పంపిణీలో భాగంగా తనకు వచ్చిన 6 వేల రూపాయల పెన్షన్‌లో రాజధాని నిర్మాణానికి 3 వేల రూపాయలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి దివ్యాంగుడు చీర్ల బాబు యాదవ్ అందించారు. రాజధాని ప్రాంత రైతులు చేసిన ఉద్యమంలో పాల్గొని పోరాడిన విధానం నచ్చి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ఒక వికలాంగుడిగా అమరావతి నిర్మాణం కోసం తన వంతుగా మూడువేల రూపాయలను ఇస్తున్నామని దివ్యాంగుడు చీర్ల బాబు యాదవ్ తెలిపారు.

## డిమాండ్ కు తగ్గట్లు విద్యుత్ ఉత్పత్తి చేయండి



అవుతోందని వివరించారు. ఆగస్టులో 250 మిలియన్ యూనిట్లు ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుకున్నామని...వరద ప్రవాహం ఇలాగే కొనసాగినట్లయితే 300 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున ఉత్పత్తిని అనుకున్న స్థాయిలో పెంచాలని మంత్రి సూచించారు. కరెంట్ కోతలు లేని ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచడం పై దృష్టి సారించాలని అధికారులకు వివరించారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన మన ప్రభుత్వం రెన్యూబల్ ఎనర్జీకి కీలక ప్రాధాన్యం ఇస్తుందని సమీక్ష సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. 2014-2019 మధ్య కాలంలో మిగలు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎలా అవతరించిందో అదే విధంగా మరోసారి ముందడుగు వేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమీక్షలో ఏపీజెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, డైరెక్టర్ సుజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వర్ల రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్

గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయనను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరికుంట్ల అనిల్ ముందుగా ఆయనకు పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు.







## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)

పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు, బిడ్డ ఆరోగ్యవంతంగా పెరుగుతుందని అంగన్‌వాడీ సూపర్వైజర్ బుజ్జి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మార్కాపురం పట్టణంలోని తూర్పు వీధిలో అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిడ్డపుట్టిన వెంటనే తల్లిపాలు తాగించడం వలన బిడ్డ పెరుగుదలకు ఎంతో ఉపయోగపడతా యన్నారు.



## జగనన్న కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ పాల్గొన్న బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 1)

పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల రోడ్ జగనన్న కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శిన బీజేపీ నాయకులు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,రూరల్ మండలం అధ్యక్షులు కె తిరుపాల్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు పాల్గొని అక్కడ డాక్టర్ భాస్కర్ రెడ్డితో ఓపీ లు, మందుల సప్లయ్, వైద్య పరికరాల అందుబాటు గురించి అక్కడ అవసరం ఉన్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. అంతేగాక కరెంట్ పోతే ఇబ్బంది ఉంది. కావున ఇన్వెర్టర్ అవసరం, హాస్పిటల్ చుట్టూ ప్రహరీగోడ అవసరమని, హాస్పిటల్‌కు ప్రత్యేకంగా బోరు లేదని పబ్లిక్ ట్యాప్ వాటర్‌తో ఇబ్బందిగా ఉంది. అంతేగాక ఆయుష్ మాన్ భారత్ పథకం ద్వారా ఏర్పాటు చేయబడిన అర్బన్ హెల్త్ సెంటర్‌కు వైఎస్సార్ పేరు పెట్టడం జరిగింది. పేరును వెంటనే తొలగించాలని ఈ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన వైద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అంతేగాక పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గృహాలు ఏర్పాటు చేస్తే నిబంధనలకు విరుద్ధంగా ఈ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటయ్యాయి. వాటిని వెంటనే రద్దు చేయాలని, మౌలిక వసతులు, రోడ్డులు, మట్టితో వేశారు. వాటిని వెంటనే సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది

### జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 1)

మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందని, జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ అన్నారు. గురువారం ఎస్సీ వర్గీకరణ సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఈ సందర్భంగా మండలంలోని చిమాట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కొండేపి నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షులు బేతపూడి కిషోర్ మాదిగ అధ్యక్షత వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో న్యాయాన్ని బతికించిందని ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడు మందకృష్ణ మాదిగన్నారు. 2004లో చంద్రబాబు నాయుడు ఆనాడు చట్టం అమలుపరిచారని, అదే చట్టం ఈరోజు సుప్రీంకోర్టులో తీర్పునిచ్చిందని, మరల ముఖ్యమంత్రి స్థానంలో చంద్రబాబునాయుడు ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకుముందు చిమాట ఎమ్మార్పీఎస్ యూత్ ఫోర్స్, అనుబంధ సంఘాల నాయకులు గ్రామస్తులు డప్పులతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు మోయిడి బసవయ్య మాదిగ, మండల మాదిగ యువజన సంఘం అధ్యక్షులు బేతపూడి కిరణ్ మాదిగ, కిన్నెర యాకోబు, చిలక బాబు , గురజాల రాజేష్, కొమ్ము ప్రమోద్, లూకయ్య, వినయ్ థామస్ , రాంబాబు, ఆదాము, సుధాకర్ రావు, సురేష్, అశోక్, జయంత్ , కిషోర్, మోజేష్, గంట ఇసాక్, పలు గ్రామాల ఎంఆర్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పెన్షన్ల పంపిణీ దేశానికే ఆదర్శం

### అనుమోలు సాంబశివరావు







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 1)

రాష్ట్రవ్యాప్తంగా నేడు జరిగిన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు తెలిపారు. మండలంలోని 24 పంచాయతీలో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఈఓ హనుమంతరావు, ఎంపీడీవో బి కల్పన ఆధ్వర్యంలో మొత్తం 6209 మంది లబ్ధిదారులు గాను రెండు కోట్ల 30 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీకి నానా యాగి చేసిందని, వాలంటరీ వ్యవస్థ లేనిదే పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదన్న మాటలను పటాపంచలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నేడు సచివాలయ ఉద్యోగులు 96% పెన్షన్ల పంపిణీ పూర్తి చేసిందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్తగా 50 సంవత్సరాల నిండిన అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, యువ నాయకులు దామచర్ల సత్య సహకారంతో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ సర్పంచ్ కొర్రపాటి మమత, కంటూ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న బిజెపి దళిత మోర్చా చేజర్ల మండల అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, ఆగస్టు 1)

గొల్లపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో భారతీయ జనతా పార్టీ చేజర్ల మండల అధ్యక్షుడు గుండాల విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు ఆదేశానుసారం సూచనల మేరకు బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఎల్లంటి శ్రీనివాసులు, కొమ్మల పెంచలయ్య గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

## పాడుబడ్డ స్థితిలో ఆర్టీసీ డిపో పట్టించుకోని అధికారులు, నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)

మండల కేంద్రమైన ఉలవపాడులోని ఆర్టీసి బస్టాండ్ కొంతకాలంగా పాడైపోయింది. దాని గురించి ఆలోచించిన నాయకులే కానీ ప్రభుత్వ అధికారులు కానీ లేరు. ఎండైనా వానైనా ప్రయాణికులు అలాగే రోడ్డుపైన చెట్ల కింద తలదాచుకుని నిడబడాల్సిందే ప్రభుత్వాలు మారిపోతున్న వీటిని గురించి పట్టించుకునే నాధుడు కనపడలేదు. ఉలవపాడు మండల కేంద్రం కనుక అనేక ప్రభుత్వ ఆఫీసులు కళాశాలలో ఎన్నో ఉన్నాయి. కాబట్టి ప్రతినిత్యం ఉద్యోగులు, విద్యార్థులు ఎంతోమంది ప్రయాణిస్తూ ఉంటారు. కొత్త వాటిని కట్టించకపోయినా ఉన్న వాటిని బాగు చేయించడానికి ఇకనైనా అధికారులు ప్రజా ప్రతినిధులు ఆలోచించగలరు. కొన్నేళ్లుగా ఆర్టీసీ బస్టాండు చిల్లచట్లతో మురుగు నీటితో నిండిపోయి పాడు పడ్డ స్థితిలో ఉంది. దీని బాగు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేయగలరని ఆశిద్దాం.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏకేయూ వైస్ ఛాన్సలర్

### ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధి లోగల వ్యాయామ విద్య కళాశాలల్లో చదువుతున్న మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ విద్యార్థులకు మంగళవారం నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల పరీక్షా కేంద్రంలో జరుగుతున్న బి.పి.ఎడ్.పరీక్షలను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పరీక్షలు అయినా కట్టుదిట్టంగా నిర్వహించి యూనివర్సిటీ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని సైతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి పరిశీలించారు. ఏకేయూ కళాశాల పరీక్షా కేంద్రంలో శారదా బి.పి.ఎడ్ కళాశాల, మేదరమెట్ల, ఏకేయూ వ్యాయామ విద్య కళాశాలలకు చెందిన విద్యార్థులు మొత్తం 109 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో విసి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి వెంట ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ ఉన్నారు.

# 'క్లీన్ కోవూరు' నా లక్ష్యం

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరులో మురుగు కాలువల పూడికతీత పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

సొంత నిధులతో పొక్లెయిన్ ఏర్పాటు

గత ప్రభుత్వ హయాంలో పొక్లెయిన్‌లు

ఇసుక, గ్రావెల్ కొల్లగొట్టడానికి ఉపయోగించేవాళ్లు

ఇప్పుడు ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా "క్లీన్ కోవూరు" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కోవూరు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా మారుస్తానన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో మురుగు కాలువలలో పూడికతీత పనులకై రూ.30 లక్షల సొంత నిధులతో పొక్లెయిన్ ఏర్పాటు చేసి రాజకీయాలలో సరికొత్త అధ్యాయానికి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీకారం చుట్టారు. గురువారం కోవూరులోని మైథిలీ థియేటర్ సమీపంలోని బాపన కాలువలో పూడిక తీయించి క్లీన్ కోవూరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో ప్రొక్లైన్లు ఇసుక, గ్రావెల్ కొల్ల గొట్టడానికి వినియోగిస్తే తమ పాలనలో ప్రజోపయోగ కార్యక్రమమైన పూడిక తీతకు ఉపయోగిస్తున్నామని అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయాలలో వచ్చానన్నారు. మురుగునీటి కాలవల్లో నీళ్ళు నిలిచిపోయిన కారణంగా పరిసరాల్లో దుర్గంధంతో పాటు ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో చాలా గ్రామాల్లో మురుగు నీటి కాలువలు పూడిపోయి ఉండటాన్ని స్వయంగా చూశానని, అవసరమైతే పూడికలతీతకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో రెండు ప్రొక్లైన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పూడికతో నిండిపోయి మురుగు నీటి పారుదలకు అవరోధం ఉన్న కాలువలలో నాయకులు చొరవ తీసుకొని



సిల్ట్ క్లియరెన్స్ చేయించాలని కోరారు. కాలువ కట్టల పక్కన నివాసాలుండే పేదలకు ఇబ్బందులు రాకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులకు సూచించారు. కాలువ కట్టలపై నివాసాలుండే వారు స్వచ్ఛందంగా నివాసాలు తొలగించుకుంటే వారికి ప్రత్యామ్నాయ ఇంటి స్థలాలు చూపించాలని ఆదేశించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఎక్కడైతే శానిటేషన్ సమస్యలు ఉన్నాయో ఆ గ్రామస్థులు విపిఆర్ ఫౌండేషన్ అందించే ఉచిత పొక్లెయిన్ సేవలు వినియోగించుకొని క్లీన్ కోవూర్ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని



కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీపీ పార్వతి, ఎంపిటీసీ నాగరాజు, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, టిడిపి మండల అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు బాల రవి, సన్నపురెడ్డి సురేశ్‌రెడ్డిలతో పాటు పలువురు పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 23వ డివిజన్ సచివాలయం పరిధిలోని అరవపాలెం, దండు పాలెం, గానుగపాలెం ఏరియాల నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ టిడిపి అధ్యక్షులు



వలివేటి పవన్ కుమార్, ఒంగోలు పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి, 23వ డివిజన్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గోపు వీరాంజనేయులు, 107వ బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి రాము, వార్డ్ ఉమెన్ పోలీసు చిరుతోటి దీపిక, వార్డు ఎడ్యుకేషన్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ ఈమని సాయి గీత పాల్గొని లబ్ధిదారులకు రూ.4 వేల పెన్షన్‌ను పంపిణీ చేశారు.

## రేషన్ షాపు ప్రారంభించిన జవ్వాజి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)

మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం నూతన రేషన్ షాపును ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, డిటీలు చంద్రశేఖర్, శ్రీనివాస్‌లతో కలిసి రేషన్ షాపు ప్రారంభించారు. లబ్ధిదారులకు వాహనం వద్ద బియ్యం సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామాంజులరెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, డీలర్ గంగరాజు, మల్లికార్జునరెడ్డి, నల్లారెడ్డి బ్రదర్స్, సింహాద్రి, జోర్నష్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 1)

పొదిలి జెడ్పీహెచ్‌యస్ పాఠశాలలో విద్యార్థులకు నూతన అన్నదానం స్కీంను గురువారం టీడీపీ ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ఒక్క విద్యార్థి ఆకలితో ఉండకూడదని ఉద్దేశంతో ఈ స్కీమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేగాక మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో ఏ సమస్య పరిష్కారానికైనా ముందుండి సాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో షేక్ కాలేషా, బుజ్జి, ఖాదర్ బాషా(గడ్డ), తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో సంతోషం చూస్తున్నా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

ఉదయం 6 గంటలకే ప్రారంభమైన పింఛన్‌లు పంపిణీ

లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందించిన ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

1వ తేదీనే ఇంటికి పింఛను వస్తుండటంతో పేదల కళ్లలో సంతోషం చూస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలంలోని గుమళ్లదిబ్బ గ్రామంలో ఆమె పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛను అందించారు. ఉదయం 6 గంటల నుంచే పింఛను పంపిణీ జరుగుతుండగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అవ్వా,తాతల్ని ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లను అందించారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 4వేల పింఛన్, దివ్యాంగులకు 6 వేల నగదును అందజేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు. తాను పెత్తనం చేసే నాయకురాలిని కాదని, సేవకురాలినని అన్నారు. ప్రజలతో మమేకమైతేనే వారి సమస్యలు తెలుస్తాయన్నారు. క్షేత్ర స్థాయిలో తిరిగి తెలుసుకుంటేనే ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయగలుగుతామన్నారు. అనంతరం గుమళ్లదిబ్బలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌కు వెళ్లి బడిలో వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగా లేదని విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తెచ్చారు. భోజనం నాణ్యత విషయంలో తగిన ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, గోపిరెడ్డి, మల్లారెడ్డి కోవూరు ఎంపీపీ పార్వతి, సర్పంచ్ యాకసిరి విజయ, వేగురు సర్పంచ్ అమరావతి, ఎంపిటిసి నాగరాజు, విమలమ్మ, పాల రవి, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

పాల్గొన్న మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

అర్జీలు స్వీకరించిన మంత్రి, ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్‌లు పాల్గొన్నారు. ముందుగా మంత్రి నారాయణకి అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, ఆయా శాఖల అధికారులతో సమక్షంలో వారు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ప్రధానంగా పెండింగ్ భవన నిర్మాణాల దరఖాస్తు దారులపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పలువురు పలు సమస్యలను మంత్రికి తెలిపారు. ప్రధానంగా కార్పొరేషన్‌లో ఫోర్జరీ సంతకాల కేసును ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన దరఖాస్తులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలన్నింటిని పరిష్కరించాలని మంత్రి నారాయణ అధికారుల్ని ఆదేశించారు.



# గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకూడదు

మరో ఆరు నెలల్లో సర్వాంద సుందరంగా ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు

అధికారుల్ని ఆదేశించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డులోని గణేష్ నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే, కమిషనర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

నెల్లూరు నగరం మూలాపేటలోని ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డులో గణేష్ నిమజ్జన ఘాట్‌ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కమిషనర్ సూర్యతేజలతో కలిసి...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. త్వరలో జరగనున్న వినాయక చవితి ఉత్సవాలకు గణేష్ నిమజ్జన ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు, ఉత్సవ నిర్వాహకులకు ఎక్కడా, ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. అదే విధంగా మరో ఆరు నెలల్లో ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డుని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నగరంలోని చిల్డ్రన్స్ పార్కు తరహాలో ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డులో పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఆగస్టు 1)

కోట మండలం విద్యానగర్ గ్రామపంచాయతీలో ఎన్‌బీఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఉన్న యూనియన్ బ్యాంక్‌లో ఈ జులై 29వ తేదీన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి కొంతమేర ఆస్తి నష్టం కలిగినదని తెలుసుకున్నారు. గురువారం ఎన్‌బీఆర్ విద్యాసంస్థల అధినేత గౌరవ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి యూనియన్ బ్యాంకులో మంటల వల్ల కాలిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఉద్యోగస్తులతో ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్, కోట మండలం నాయకులు ఉన్నారు.

# నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు

## కక్ష్య సాధింపులు వద్దు

### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లి హరిజనవాడ లో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో సి.సి. రోడ్లు , డ్రైన్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య శంకుస్థాపన చేశారు. 23వ డివిజన్‌లో నాకు అతిపెద్ద భారీ మెజారిటీ ఇచ్చారు. ఈ డివిజన్‌లో వైసీపీ నాయకులు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి 2 వేలు మెజారిటీ వస్తుందని, ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. కానీ ఒక్క పోలింగ్ బూత్‌లో కూడా వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రాలేదు. అన్ని పోలింగ్ బూత్‌లలో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ వచ్చిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రజలు మనమీద చాలా నమ్మకం పెట్టుకున్నారు. పదిమందికి మేలు చేసే పనులకు శ్రీకారం చుడదాం. మనకోసం కష్టాల్లో పని చేసిన నాయకుల, కార్యకర్తల గౌరవం పెరిగే విధంగా వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఒక వారం రోజులుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఒక జాతరను తలపిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు. 23వ డివిజన్ చాలా పెద్ద డివిజన్. ఈ డివిజన్‌లో కాలనీలు చాలా ఎక్కువగా ఉన్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయి. ఈ ప్రాంతంలో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు ఏ ఒక్క నాయకుడు పాల్పడినా నేను సహించని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల మధు, నన్నం శ్రీనివాసులు, పామూరు సుధాకర్ రెడ్డి,నెల్లిపూడి సుధాకర్, సుబ్బారావు, మల్లికార్జున, నగళ్ల బాబుజీ,సికారి భాస్కర్, రమణయ్య, పులి మహేష్, రమణయ్య, రామకృష్ణ, పనబాక భూలక్ష్మి, మమతారెడ్డి, బాబు నాయుడు, రామకృష్ణ, శివ, కత్తి హరి, చంద్ర, మాధవి, రామచంద్రయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రబ్బాని, సాజిద్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన మినీ లారీ

## ఆటో డ్రైవర్ మృతి...



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 1)**

మండలంలోని సోమవారిపేట గ్రామ సమీపంలోని అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఓ మినీ లారీ ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో మినీ లారీ ఆటో రెండు బోల్తా పడ్డాయి. సమాచారాన్ని అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# 6న చుండూరు దళిత నరమేధ సభలు నిర్వహించాలి

## దళిత నేత నీలం నాగేంద్రరావు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)**

ఆగస్టు 6 తేదీన చుండూరు నరమేధ స్మారక సభలు నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. 1991 ఆగస్టు 6న అప్పటి గుంటూరు జిల్లా చుండూరులో కాంగ్రెస్ పార్టీ అండతో నర అంతకరెడ్ల ముఠా మాల పల్లె దాడి చేసి మారణ కాండ సృష్టించిందన్నారు. ఈ ఆటవిక దాడిలో మరణించిన పది. మంది మాలలను గోతాలలో చుట్టి తుంగభద్ర నదిలో పడవేశారన్నారు. మాలపల్లె చుట్టూ పోలీసులను పెట్టి పోలీసుల అండతో మాలలను నిరాదాయులను చేసి గొడ్డళ్లు కత్తులతో మాలలను ఊచకోత కోశారన్నారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి జనార్ధన్ రెడ్డి చుండూరు మాలల మారణకాండ జరిపిన హంతక రెడ్ల ముఠాకు గొడుగు పట్టారన్నారు. 1985లో కారంచేడులో మాదిగలపై మారణకాండ జరిపిన కమ్మ వారికి ఆనాటి తెలుగుదేశం ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మద్దతు ఇవ్వక దళితులకు న్యాయం చేయటానికి ఆపసోపాలు పడ్డారన్నారు కానీ చుండూరులో మాలలను ఊచకోత కోసిన కాంగ్రెస్ రెడ్లు రాష్ట్రవ్యాప్తంగా చుండూరు సంఘీభావ ఆందోళనలపై దాడి చేశారన్నారు. జనార్ధన్ రెడ్డి పోలీస్ బలగాలతో యూనివర్సిటీలు విద్యార్థి ఉద్యమాలను కూడా అణిచి వేశారన్నారు. చుండూరు బాధితులకు న్యాయం జరగాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పల్లెవీరుడు అనిల్ కుమార్‌ను సెప్టెంబర్ 10వ తేదీన చుండూరు దీక్ష శిబిరంలోనే జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పోలీసులచే కాల్చి చంపించాడన్నారు. రాష్ట్రంలో చుండూరు దళిత నరమేధం పై నోరెత్తకుండా నిర్బంధ, ఫాసిస్ట్ పాలన కొనసాగించాడన్నారు. చుండూరు దళిత ఉద్యమం దిక్కులేని పరిస్థితుల్లో రాష్ట్రం నుంచి దేశ రాజధాని ఢిల్లీకి మారిందన్నారు. ఢిల్లీలో అప్పటి రాష్ట్రపతి , ప్రధానమంత్రి పీవీ నరసింహారావుని కలిసి చుండూరు మాలల జాతీయస్థాయి ఉద్యమం చేశారన్నారు. దళితుల వజ్రాయుధమైన ఎస్సీ ఎస్టీ యాక్ట్ చుండూరు మాలల రక్తపు జ్వాలల పుణ్యమేనని దళితులందరూ గ్రహించాలన్నారు. ఆగస్టు 6న చుండూరు దళిత నరమేధ స్మారక సభలు నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు.

# పెన్షన్ పెంచి కొనసాగించే విధానం హర్షదాయకం

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 1)**

గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం పెన్షన్ పెంచి ఇవ్వడం హర్షదాయకమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు దేవాంగ నగర్ నందు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని అధికారులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెన్షన్ రూ.3000లు ఇస్తే ప్రస్తుత ప్రభుత్వంలో 4000 ఇస్తూ అలాగే వికలాంగులకు, ఇతర విభాగాల పెన్షన్ దారులకు 6000 రూపాయలు ఇవ్వడం చాలా హర్షదాయకమని అన్నారు. పెన్షన్ల పంపిణీ దినము పండుగ రోజు వలే పేద ప్రజలు పండుగ చేసుకుంటున్నారని, మున్సిపాలిటీ పరిధిలో మొత్తము 4322 పింఛన్లకు గాను రూ 1,89,37,000 లు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో అర్హత కలిగి ఉండి పెన్షన్ పొందుటకు అర్హులుగా ప్రకటించ బడి డబ్బు రానివారు సుమారు 250 మంది ఉన్నారని, వారి విషయంలో ప్రభుత్వము ఒక స్పష్టమైన చర్యలు తీసుకుని వారు పెన్షన్‌లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం తగిన ఉత్తర్వులు పెన్షన్ పొందే విధంగా వెసలుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ వాసు బాబు, స్థానిక నాయకులు షేక్ హుస్సేన్, పీరా, వీరయ్య, భాష, తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 1)**

పెద్దారవీడు మండల కేంద్రంలో గురువారం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటలు ప్రకారం సీఎం చంద్రబాబు పెంచిన పింఛన్లను అందజేస్తున్నారని తెలిపారు. అనంతరం పింఛన్‌దారులకు స్వయంగా పింఛన్‌లను అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, గుమ్మా గంగరాజు, దండా వెంకటేశ్వరరెడ్డి, ప్రభుత్వ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారుశుద్ధ్య పనులు పర్యవేక్షించిన పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఆగస్టు 1)**

చంద్రశేఖరపురం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ పర్యవేక్షించారు. గురువారం గ్రామంలో ప్రధాన రహదారులు వెంబడి చెత్తను కార్మికులు తొలగించారు, గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఉన్న మట్టి,చెత్త, తొలగించాలని కార్మికులను ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డుమీద ప్రజలు చెత్త వేయకుండా సహకరించాలని ఆయన కోరారు, వర్షాల కారణంగా అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ తీసుకునే చర్యలకు ప్రజలు సహకారం అందించాలని రాంప్రసాద్ కోరారు. దోమల నివారణకు చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. డ్రైనేజ్ మురికి నీరు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. పారిశుధ్య కార్యక్రమాల్లో కార్మికులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాంప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి మండలంలో పింఛన్‌ల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 1)**

కనిగిరి మండలం తుమ్మకుంట పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4,000 రూపాయలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపురం, తుమ్మకుంట, నడింపల్లి, లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి నేరుగా అందజేశారు. సచివాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలసి టిడిపి నాయకులు ఇండ్ల రామకృష్ణ డోర్ టు డోర్ పింఛన్ దారులకు దగ్గరుండి ఆయన చేతుల ప్రతి అవ్వకు, తాతలకు సచివాలయ సిబ్బందితో అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి నాయకుడు ఇండ్ల రామకృష్ణ, రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నియంత్రణ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 1వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఒంగోలు ఏ.బి.యమ్. కాలేజీ నందు , రైల్వే స్టేషన్ రోడ్డులో చట్టాన్ని అమలు పరచడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పొగాకు నియంత్రణ లీగల్ అడ్వయిజర్ పి శివశంకర్, అడ్వకేట్ ప్రదీప్ పాల్గొన్నారు. విద్యార్థులకు పొగాకు తాగడం వలన కలుగు నష్టాల గురించి వివరించారు. వంద గజాల దూరంలో ఎటువంటి పొగాకు పదార్థాలను అమ్మకూడదు, 18 సంవత్సరముల లోపు పిల్లలకు విక్రయించకూడదని తెలిపారు. పాన్ షాపులు సందర్శించి వారికి ధూమపానంపై పలు సూచనలు చేశారు. జాతీయ పొగాకు నియంత్రణ చట్టం కఠినంగా అమలు చేయాలని, బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయకూడదని, మైనర్ బాలలకు పొగాకు ఉత్పత్తులను అమ్మినచో వారికి జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. ప్రతి పాన్ షాప్ ముందు ప్రోగ తాగరాదు అనే నిధానంతో బోర్డు పెట్టేలా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ భగీరథి, పి రాజేశ్వరి, సైకాలజిస్ట్ శ్రీనివాసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్ సుందర్ ప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బ్రహ్మయ్య, పోలీస్ డిపార్ట్మెంట్, లేబర్ డిపార్ట్మెంట్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ , , మరికొన్ని లైన్ డిపార్ట్మెంట్స్ నుంచి అధికారులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## టిడ్కో ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

ప్రభుత్వ సహాయంతో ప్రారంభమైన గృహ నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులకు సూచించారు. గృహ నిర్మాణ సంస్థ, టిడ్కో ఆధ్వర్యంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ స్థితిగతులపై



గురువారం ప్రకాశం భవనంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలలో పూర్తయ్యాయి. వివిధ దశలలో ఉన్న వాటి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ఆమెకు వివరించారు. నిర్మాణాలన్నీ పూర్తి కావడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆమె ఆరా తీశారు. లబ్దిదారులందరూ త్వరగా ఇళ్లు పూర్తి చేసుకునేలాగా చూడాలన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కలెక్టర్ చెప్పారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. టెడ్కో కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం చెల్లింపులు జరిగిన పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా హౌసింగ్ పి.డి. ఈమని పేరయ్య, ఒంగోలు, మార్కాపురం ఈఈలు పెరుగు శ్రీనివాస ప్రసాద్, వి.దాశరథి శర్మ, అన్ని నియోజకవర్గాల డి.ఈ.ఈ.లు, టిడ్కో ఈ.ఈ. జి. వెంకటేశ్వరరావు, డి.ఈ.ఈ, కె. వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

## మనుబోలు మండలంలో కాకాణి పర్యటన



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, జట్ల కొండూరు గ్రామంలో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. జట్ల కొండూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు యర్రమాపు శరత్ కుమార్‌రెడ్డి (శంకర్ రెడ్డి) అనారోగ్య పాలవడంతో ఆరోగ్య పరిస్థితిని వాకబు చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. జట్ల కొండూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి పట్టాభిరామిరెడ్డి (బుజ్జిరెడ్డి) మరణించడంతో ఆయనకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను కాకాణి పరామర్శించారు. కాకాణి వెంట హాజరైన పలువురు మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు నాంది పలికిన చంద్రబాబుకు ఎమ్మార్పీఎస్ తరఫున రావినూతల ఏసుబాబు ధన్యవాదాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)

భారతదేశంలోనే చిరకాల స్వప్నం అయిన ఎస్సీ వర్గీకరణను గురువారం సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సంచలన తీర్పుకు ఉలవపాడు ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు రావినూతల ఏసుబాబు గురువారం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల్లో రిజర్వేషన్లు అందని వర్గాలను గుర్తించాలని 1996లో ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు ఒక మిషన్ ఏర్పాటు చేశారు. వెనకబాటు ప్రతిపాదికన ఎస్సీలను నాలుగు వర్గాల విభజించి 15% రిజర్వేషన్లు గ్రూపు కాగా, గ్రూప్-ఏకు వన్ పర్సెంట్, బీకి 7%, సికి 6 %, డీకి 1%గా నిర్ణయించారు. ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ యాక్ట్ రూపొందించారు. దీన్ని సవాల్ చేస్తూ హెచ్ సి ఆ తర్వాత సుప్రీంలో పిటిషన్లు దాఖలయ్యాయి. తరువాత దాన్ని కొట్టి వేయబడింది. ఈ 30ఏళ్లల్లో ఎన్నో ఉద్యమాలు ఎన్నో ప్రాణాలు మాదిగలు కోల్పోయారు. ఎస్సీలను గమనించిన మోదీ కమిటీ వేయడంతో వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ వర్గీకరణ సమర్థ నియమని తెలిపింది. ఎస్సీలు చాలా వెనుకబడిన వర్గాలుగా ఉన్నట్లు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ అవశ్యకత ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కొన్ని కులాల్లో వర్గీకరణ చేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని వెలువరించింది. విద్యా ఉద్యోగాల రిజర్వేషన్ కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తీర్పు వెలువరించింది. ఈ తీర్పును ఎమ్మార్పీఎస్ మాదిగల తరఫున సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు.

# సర్వేపల్లిలో పండగలా పింఛన్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, సర్వేపల్లి, ఆగస్టు 1)

తోటపల్లి గూడూరు మండలంలోని చింతోపు, కొత్తపాళెం, తోటపల్లి, ఇస్కపాళెం, మల్లికార్జున పురంలో పింఛన్‌లను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఒకటో తేదీన ఉదయం నుంచి పింఛన్ పంపిణీ చేయడంపై లబ్ధిదారుల్లో ఆనందం నెలకొంది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పింఛన్‌ను రూ.4 వేలు నుంచి రూ.15 వేలు వరకు అందజేయడం అద్భుతమని సోమిరెడ్డి తెలిపారు. దేశంలో రూ.30తో సామాజిక పింఛన్ పథకానికి శ్రీకారం చుట్టిందే మహానుభావుడు ఎన్టీఆర్ అని చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. రూ.2 వేలు పింఛన్‌ను రూ.3 వేలకు పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కసారిగా రూ.4 వేలుకి పెంచి లబ్ధిదారులు ప్రశాంతంగా జీవించే అవకాశం కల్పించారని కితాబు ఇచ్చారు. దేశంలోనే ఈ స్థాయిలో పింఛన్లు అందజేస్తుంది ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే..ఇది చాలా అరుదైన ఘనత అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ లబ్ధిదారులు, ప్రజలందరి తరఫున సీఎం చంద్రబాబు నాయుడికి సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ప్రసూతి, చిన్న పిల్లల వైద్య విభాగాల నందు ఉచిత వైద్య సేవలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఒంగోలు గుంటూరు రోడ్డు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు సీనియర్ గర్భకోశ, ప్రసూతి వైద్య నిపుణులు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, పురిటి బిడ్డలు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కుట్టుబోయిన వెంకటేష్ లచే ఆగస్ట్ 1 నుండి 7 వ తేదీ వరకు ఓపీ ఉచితంగా చూడబడుతుందన ఆసుపత్రి యాజమాన్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. పరీక్షలు, వైద్య సేవలు, కాన్పులు, ఆపరేషన్‌లు రాయితీపై చేయబడతాయని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాలకు హెల్ప్ లైన్ నంబర్ 8184 828282ను సంప్రదించాలని కోరారు.

## 10వ తేదీ లోపు మున్సిపల్ సిబ్బందికి జీతాలు ఇవ్వండి

### అయ్యా అంటే ఇచ్చేవారు కాదు ఆ వైసీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

మా మున్సిపల్ కార్మికుడు ఎవరైనా చనిపోయారు. ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇయ్యమంటే ఆలోచించే వారు వైసిపి నాయకులు. గడిచిన ఐదేళ్లలో వైసిపి పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఏమయ్యారో తెలియదు. ఇక వారి నాయకుడు జగన్మోహన్ రెడ్డి అయితే పరదాల చాటున తిరిగిన వైనం అందరికీ తెలిసిందే. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 60 రోజుల్లోనే మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్పొరేషన్ పరిధిలో సమస్యలు ఏమైనా ఉంటే సత్వరమే పరిష్కరించేందుకు ఇక్కడ వేదిక ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. ఫోర్జరీ చేసి నిధులను దుర్వినియోగం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ తరఫున మంత్రి నారాయణకి జనసేన నాయకులు అర్జీ ఇచ్చారు. ఇళు ్ళ, కమర్షియల్ కాంప్లెక్స్‌ల విషయంలో ప్రజలను సమస్యలతో నరకయాతనకు గురి చేశారన్నారు. అటువంటిది అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని మా నాయకులు కాకు మురళి రెడ్డి చొరవతో ఫోజరీ జరిగిందని నిరూపించబడింది. కేసు నమోదయి 13 రోజులైనప్పటికీ దోషులను అరెస్టు చేసి విచారణ జరపలేదని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రిని కోరారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో కోటా కార్పస్ మొక్కలను తొలగించి మంచి మొక్కలు నాటాలని తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ లిమిట్లోని పలుచోట్ల అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను,డ్రైనేజి వ్యవస్థను బాగు చేయాలని కోరారు.

# సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు




### రూ.150లకి కందిపప్పు, స్టీమ్ బియ్యం రూ.48, పచ్చి బియ్యం రూ.47

### ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

### రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

### నెల్లూరు కార్పొరేషన్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి, కమిషనర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)

రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాలలో సరసమైన ధరల్లోనే నాణ్యమైన సరుకులను ప్రభుత్వం విక్రయిస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం పౌర సరఫరా శాఖాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో కమిషనర్ సూర్యతేజతో కలిసి ఆయన సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రూ. 150లకు కందిపప్పు, స్టీమ్ బియ్యం 48, పచ్చి బియ్యం రూ.47 చొప్పున ప్రజలకి విక్రయిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper www.shanmukhavelugu.com
8 | 02.08.24 శుక్రవారం

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 1)

రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్ల దారులకు ఆగస్టు నెలలో అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. గురువారం ఒంగోలు నగరంలోని కబాడిపాలెం, తూర్పు క్రిష్టియన్‌పాలెంలో అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ సొమ్ము అందజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుంటూరు రోడ్డులోని పోతురాజు కాలువను పరిశీలించారు. అనంతరం సమ్మర్ స్టోరేజి ట్యాంక్ 1, 2 లను, ఫిల్టర్ బెడ్స్‌ను పరిశీలించి వివరాలను మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కొప్పోలు సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ జస్వంత రావు, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 1)

మండలంలోని సుంకేసుల గ్రామంలో రెండో నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం 1వ తేదీన గురువారం తెల్లవారుజామున టిడిపి మాజీ సర్పంచ్ అనుముల ప్రసాదు చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ సెక్రటరీ పెద్దిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాటల ప్రకారం సీఎం చంద్రబాబు పెంచిన పింఛన్లను అందజేస్తున్నామని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు 1 తేదీ లేదా 2వ తేదీలో మాత్రమే పింఛన్ పంపిణీ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ సెక్రటరీ రొడ్డా పెద్దిరాజు, వీఆర్వో బేబీ, వీఆర్ఏ నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పురుషోత్తం, శివ, మహిళా పోలీస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డ్ మెంబెర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు తల్లి పాలు ఇవ్వడం ప్రథమ ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ తమీర్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

పిల్లలకు అస్థి, మంచి చదువు ఇవ్వాలని తపన పడతామో, అలానే తల్లి పాలు ఇవ్వడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడం ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవాలని, తల్లిగా నేను కూడా ఇదే నిర్ణయం తీసుకున్నా అని జిల్లా కలెక్టర్ తమీర్ అన్సారియా పిలుపునిచ్చారు. జిజిహెచ్ (రిమ్స్) లో బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాలను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. పిల్లల వైద్యులు డాక్టర్ ఎలిజిబెత్ అధ్యక్షత వహించారు. తల్లి పాలు పలు కారణాల వల్ల ఇవ్వలేక పోయే తల్లులకు తల్లి పాల బ్యాంక్ జిల్లాల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించామని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వెయ్యి రోజుల పాటు తల్లి ఇవ్వడం ఎంతో ఉత్తమమైన మార్గం అని, ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఇద్దరు బిడ్డల తల్లిగా వారికి కూడా ఇదే తరహా పద్ధతిలో తల్లి పాలు ఇవ్వడానికి నేను సిద్ధం అయ్యామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ఏడుకొండల రావు మాట్లాడుతూ బిడ్డకు తన పాలు ఇవ్వని తల్లుల్లో బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశాల వున్నాయని, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తల్లి పాలు ఇవ్వడం తప్పనిసరి అని అన్నారు. జిజిహెచ్ లో పనిచేస్తున్న సిబ్బంది తో పాటు వచ్చే రోగులకు ఫీడ్ రూమ్స్ ఏర్పాటు చేశామని, వారం పాటు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా దేవి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల ఆరోగ్య కేంద్రాల్లో, ప్రజలకి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా వైద్య అధికారి సురేష్ కుమార్ తెలిపారు.

# 29వ డివిజన్‌లో పింఛన్‌లు పంపిణీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల అందిస్తున్న వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఇస్తున్న పెన్షన్ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 29వ డివిజన్ లోని పింఛన్ కార్యక్రమం లో 29వ డివిజన్ టీడీపి అధ్యక్షులు పెద్ది శెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్లోని పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి, హాస్పటల్‌లో వాళ్లు ఎక్కడ ఉంటే అక్కడ పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంజి విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది డివిజన్లో ని నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని అందజేశారు.

## 98% శాతం పింఛన్లు పంపిణీ

### పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో తోట చందన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)

మార్కాపురం మండలం గొట్టిపడియ గ్రామంలో ఎంపీడీవో తోట చందన పెన్షన్లు అందజేశారు. గొట్టిపడియా గ్రామంలో గురువారం ఉదయం 7 గంటలకు ఎంపీడీవో చందనతో కలిసి సచివాలయం ఉద్యోగస్తులు సమక్షంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందించారు. అనంతరం గ్రామంలో ఎన్ని పింఛన్లు వచ్చాయి. ఎలా అందిస్తున్నారో ఆరా తీశారు. ఎక్కడా ఎలాంటి ఆలసత్వానికి తావు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. వృద్ధులు, వితంతువులు, చంద్ర అన్నకు మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణకు ముందు నుంచి కట్టుబడి ఉంది చంద్రబాబు అని తెలిపారు. దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందన్నారు. అణగారిన వర్గాల అలుపెరుగని యోధుడు మందా కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. వర్గీకరణకు కట్టుబడిన ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐ శ్రీరామ్‌ను అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్




### గంజాయి నేరస్థలను సమర్ధవంతంగా పట్టుకున్న ఎస్ఐ శ్రీరామ్

### ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 1)

సింగరాయకొండ ఎస్ఐ తుళ్లూరు శ్రీరామ్‌ని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు నియమ నిబంధనలకు లోబడి తన డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తూ, నేరస్తులను పట్టుకుని వారికి శిక్షలు పడేంత వరకు పోరాడి పోలీస్ వ్యవస్థకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్నందుకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఎస్ఐ తుళ్లూరు శ్రీరామ్‌కి ప్రశంసా పత్రం అందించారు. ఇందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారులే కాకుండా యావత్తు సమాజం ఎస్ఐ శ్రీరామ్ పట్ల అన్ని వర్గాల ప్రజలు మనస్ఫూర్తిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే గాక రెండు రోజుల క్రితం సింగరాయకొండ బైపాస్ వద్ద కాపు కాసి కారులో తరలిస్తున్న 40 కేజీల గంజాయిని పట్టుకుని అందుకు సంబంధించిన ఎనిమిది మంది ముఠా సభ్యులను పట్టుకొని పోలీస్ వ్యవస్థకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన ఎస్ఐ శ్రీరామ్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఏది ఏమైనా సింగరాయకొండ మండల పరిధిలో పోలీస్ వ్యవస్థకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగిస్తున్న సింగరాయకొండ ఎస్ఐ శ్రీరామ్‌కు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వైసిపి కార్యకర్తల పై టీడీపీ నేతల దాడి

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)
ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో టిడిపి అరాచకాలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. మండలంలో మద్దలకట్ట పంచాయతీ చాట్లమడ గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల పై టీడీపీ కార్యకర్తలు దాడి చేయడంతో మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గత మంగళవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ కార్యకర్తలు జడ్డా రమేష్, నరేష్‌లను టీడీపీలోకి రావాలని కక్ష సాధింపు చర్యగా హేళనగా మాట్లాడారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని కొట్లాటకు దిగారు. టీడీపీ నాయకులు జడ్డా యోహాన్ కుటుంబ సభ్యులు మారణాయుధాలతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు జడ్డా రమేష్, నరేష్ లపై దాడి చేశారు. జడ్డా రమేష్ తలకు తీవ్ర గాయాలు, నరేష్ తలకు తీవ్రంగా గాయంతో పాటు నడుము విరిగింది. క్షతగాత్రులు మాట్లాడుతూ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న జడ్డా రమేష్, నరేష్‌ను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం రాత్రి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకుల పై టీడీపీ నాయకులు దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, ఈ విషయం పై జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూసానని చెప్పారు. ఆయన వెంట మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవలయ యాదవ్, మాజీ సర్పంచ్ దుద్దెల వెంకటరెడ్డి, మండల నాయకులు సేనారెడ్డి, సర్పంచులు శివకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ చిరంజీవి నాయకులు గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యంరెడ్డి, బత్తుల కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సెలవులో కొత్తపల్లి సర్పంచ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)
మండలంలోని కే కొత్తపల్లి సర్పంచ్ ఇమ్మడి శ్రీరాములు ఆరు నెలల పాటు సెలవు పెడుతున్నట్లు తెలిపారు. అనారోగ్య కారణాల రీత్యా 6 నెలలు సెలవు పెడుతున్నట్లు సంబధిత పత్రాన్ని మార్కాపురం మండల అభివృద్ధి అధికారి తోట చందనకు అందజేశారు. ఆరోగ్యం బాగోలేనందునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇమ్మడి శ్రీరాములు వెల్లడించారు.

# ఉద్యానవన పంటలను పరిశీలించిన డ్వామా పిడి





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 1)
మండలం కేంద్రంలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి డ్వామా పిడి అర్జున్ రావు పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో అలసత్వం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సచివాలయం సిబ్బందికి ప్రతి ఒక్క సచివాలయం సిబ్బంది లబ్ధిదారులు ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వాలని తెలియజేశారు. దేవరాజు గట్టు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా వేసిన ఉద్యానవన శాఖ పంటలను డ్వామా పీడీ అర్జున్ రావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన రైతులకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సిబ్బందికి తెలియజేశారు. మొక్కల సంరక్షణలో రైతులు కీలకంగా వ్యవహరించాలని రైతులకు తెలియజేశారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి నిర్మలాదేవి, ఎంపీడీవో రాజ్ కు, ఏపీఓ మంత్రు నాయక్, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, కంప్యూట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ముస్లిం మహిళా హక్కుల దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)
ఇండియన్ రెడ్ క్రాస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ముస్లిం మహిళల హక్కుల దినోల్సవ వేడుకలు రెడ్ క్రాస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. కన్వీనర్ కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ బాబు ముఖ్య అథితిగా విచ్చేసారు 1997 ఆగస్టు 1 వతేది త్రిబుల్ తలాక్ రద్దు చేసిన రోజున దేశమంతా ఈ వేడుకలు నిర్వహిస్తారని కార్యదర్శి సుజాత తెలియజేసారు. ముస్లిం మహిళల జీవితాలలో శాపంగా మారిన త్రిబుల్ తలాక్ రద్దు మరియు ముస్లిం మహిళల హక్కుల గురించి ఇస్లాం మతం స్త్రీ లకు సమాభాహక్కులు కల్పించినప్పటికీ కొందరు స్వార్ధపరులైన మతపెద్దలు దానికి వక్రభాష్యాలు చెప్పి పెడదోవ పట్టించారని ప్రముఖ హైకోర్టు న్యాయవాది కరీముల్లా విపులంగా తెలిపారు. సమాజంలో విద్య , సేవ ద్వారా ఉన్నత స్థానానికి కి చేరిన ముగ్గురు ముస్లిం మహిళా మూర్తులు జిల్లా వినియోగదారుల ఫోరమ్ సభ్యరాలు శ్రీమతి సమీరా సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వహుకురాలు సయ్యద్ షహనాజ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రెడ్ క్రాస్ మహిళా కో కన్వీనర్ డాక్టర్ మజ్ను బేగంలను సత్కరించారు. ఈ సభకు హాజరైన ముస్లిం మహిళలకు ఆరోగ్య సంరక్షణా కిట్లు ( హైజీన్ కిట్లు ) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి రాఘవ పాలక మండలి సభ్యులు మారెళ్ల సుబ్బారావు , ప్రసన్న రాజు, సయ్యద్ ఇక్బాల్, కోసూరి శ్రీదేవి, పూర్వ ఒవుడా ,చైర్మన్ సింగరాజు మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.






# రొయ్యల పెంపకం పై కలెక్టర్ సమీక్ష






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)
రొయ్యల రైతులు, హెచరి యాజమాన్యంతో 'మోనోడావ్' రొయ్య పెరుగుదల పై సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ వారి కాన్ఫిరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన మత్స్యశాఖ సమావేశము ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ కమీషనర్ , తమ్ముడేలా శంకర్ ప్రకాశం జిల్లాలోని రొయ్యల పెంపకము రైతులు, హెచరి యాజమాన్యం వాడు, ప్రాసెసింగ్ ప్లాంట్ యాజమాన్యం వారు, రొయ్యల సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపినాథ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా నాసిరకం సీడ్ అయిన 'పి.మోనోడాన్ ' సీడీను వైష్ణవి హెచరి గూడూరు నుంచి, మున్నంగి హెచరి నెల్లూరు నుండి దిగుమతి చేసుకున్న సీడ్ వల్ల రొయ్య ఎదుగుల తగ్గిపోయి రైతులు తీవ్రముగా నష్టపోయినారు అని తగిన పరిహారము ఇప్పించవలసినదిగా కోరుతూ తమ ఆవేదనను వ్యక్తం పరిచారు. రొయ్యల హెచరి నుంచి "పి.మోనోదాన్ ' సీడీ ను శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్ ల్యాబ్ కు పంపడమైనది. సీడీ నాణ్యత పరీక్ష (జీసీ సీక్వెన్స్) అనంతరం నివేదికను అనుసరించి రొయ్య రైతులకు తగు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిపి తగు న్యాయం జరిగే విధముగా చర్యలు చేపట్టబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర రెడ్డి, నెల్లూరు జిల్లా మత్స్యశాఖ అధికారి యం నాగేశ్వరరావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు నెల్లూరు డాక్టర్ వివిఆర్ బాబు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు గూడూరు, తిరుపతి జిల్లా వారు, మత్స్యశాఖ సహాయ, సంచాలకులు, చీరాల బాపట్ల జిల్లా వారు, ప్రకాశం జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు, మత్స్య అభివృద్ధి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారాయణతో కందుకూరు సబ్ కలెక్టర్ భేటీ

### మంత్రి నారాయణ, కమిషనర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి

### మంత్రికి పూలమొక్కను అందచేసిన సబ్ కలెక్టర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 1)
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్‌లతో కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి గురువారం భేటీ



అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో వారిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నారాయణకి విద్యాధరి పూలమొక్కను అందచేశారు. అనంతరం ఇరువురు పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 1)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని కలికివాయి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బందితోపాటు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు హాజరై లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కలికివాయ గ్రామ అధ్యక్షులు వల్లపు రవి, బిజెపి మండల అధ్యక్షుడు కల్లగుంట్ల సురేష్ బాబు, టిడిపి నాయకులు గనిపినేని రవి, తన్నీరు సుబ్బారావు మరియు తేదేపా నాయకులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యంతో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### ప్రతిభ కనబర్చిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 1)
విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అందించారు. తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూ వృత్తి నైపుణ్యంతో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలకు అడ్డుకట్ట వేయుట, కోర్టు విధులను ప్రతిభావంతంగా నిర్వహించి వివిధ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేయుట, పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సక్రమ నిర్వహణ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని గురువారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేసారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో సింగరాయకొండ ఎస్ఐ తుళ్లూరు శ్రీరామ్, ఎఎస్ఐ సిహెచ్ శేషారెడ్డి, హెచ్‌సి తిరుపతి స్వామి, పిసిలు విజయ్ కుమార్, శ్రీనివాసరావు, శ్యాం సుందరం, హెచ్‌సి బాలరాజు, ఒంగోలు టు టౌన్ పీఎస్ హెడ్ కానిస్టేబుల్ ఖాజావలీ, కానిస్టేబుల్ కోటేశ్వరరావులను ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, దక్కిలి, ఆగస్టు 1)

మండలంలో ప్రభుత్వ వైద్యాధికారి బిందు ప్రియాంక ఆధ్వర్యంలో తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం తల్లిపాలు ఇచ్చే తల్లులందరికీ మద్దతుగా కమ్మపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు ప్రియాంక మాట్లాడుతూ చిన్నపిల్లలు జన్మించిన గంటలో తల్లి పాలు బిడ్డకు జీవరక్షకు బిందువులు అని, బిడ్డ యొక్క సంపూర్ణ మానసిక వికాసం కోసం పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లిపాలతోనే సాధ్యమవుతుందని, తల్లిపాలు బిడ్డ శరీరానికే కాదు, మెదడుకు కూడా పోషణను అందిస్తుందని, తల్లిపాలతో ఉన్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో ఉండవని అలాంటి తల్లిపాలను ఏ విధముగా తక్కువగా చూడకుండా మీ బిడ్డల ఆరోగ్యకరమైన జీవితాల కోసం ప్రతి తల్లి పుట్టిన ప్రతి బిడ్డకు ఎలాంటి లోటు లేకుండా ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పరిమళ. మెడికల్ సూపర్ వైజర్ ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి ఉషా, ఎఎన్ఎం రమణమ్మ, ఆశవర్కర్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

### తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 1)

మండలంలోని జమ్మలమడక గ్రామ పరిధిలోని అంగనవాడీ సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లిపాల వలన కలిగే లాభాలను తల్లిపాలు బిడ్డకు (ముర్రుపాలు) మొదటి టీకా తల్లిపాలు బిడ్డకు త్వరగా జీర్ణం అవుతాయి. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన తల్లికి క్యాన్సర్ వంటి రోగాలు దూరం అవుతాయి, తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డకు తెలివి, తేటలు ఎక్కువగా ఉంటాయని, డబ్బా పాల వలన కలిగే నష్టాలను మాచర్ల ఐసిడియస్ సూపర్ వైజార్ ఎం.జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ సభ్యులు జి మల్లేశ్వరి, ఎన్ చిలకమ్మ, పి మల్లేశ్వరి, పి మేరి, పి మంగమ్మ, యం తిరపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ డైరెక్టర్ దేవేంద్రనాథ్‌తో అపిసెట్టి భేటీ

### ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు రూరల్, ఆగస్టు 1)

డిప్యూటీ డైరెక్టర్ దేవేంద్ర నాథ్‌ను విజయవాడ ఏపీపీఎస్‌సీ ఆఫీస్‌లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఏపీపీఎస్సీ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# పాత సింగరాయకొండలో పడకేసిన పారిశుధ్యం

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
### సైడ్ కాలువల్లో ఎక్కడి పారిశుధ్యం అక్కడే
### సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారి
### డ్రైనేజీ కాలువల్లో పూడికతీత శూన్యం
### ఆదాయ వనరుల పుష్కలంగా ఉన్న అభివృద్ధి శూన్యం
### రోగాల బారిన పడుతున్న ప్రజానీకం
### రాత్రి వేళల్లో దోమల స్వైర్యవ్యహారం
### పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్య వైఖరి ఇందుకు నిదర్శనం






(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 1)

మండలంలోని పాత సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైనేజీ సమస్య ఆ గ్రామ పంచాయతీ ప్రజలకు శాపంగా మారింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని గ్రామపంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయితే ఈ నేపథ్యంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇక్కడ కలిసి ఉంది ఈ ఆలయానికి ఎంతో విశేషమైన చరిత్ర ఉంది. అయితే ఇలాంటి గొప్ప పంచాయితీలో ప్రజానీకం సాయంత్రం 6 దాటితే డ్రైనేజీ కాలంలో ఉన్న దోమలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయని పంచాయతీలో ఉన్న మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా ఏ ఒక్క డ్రైనేజీ కాలువల్లో క్లీన్ అండ్ గ్రీన్ పరిశుభ్రత చేయించిన దాఖలాలు కూడా లేవని పలువురు మహిళలు చెప్పుకుంటున్నారు. దీనికి తోడు పాత సింగరాయకొండ గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో ఆ మురుగు నీటి మీద చెత్తాచెదారం చేరి క్రిమిసంహారక సూక్ష్మజీవులు వ్యాపించి ఆ దోమల కాస్త ప్రజలపై దాడి చేయడంతో గ్రామపంచాయతీ పరిధిలో పలువురు రోగాల బారిన పడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక కనీసం గ్రామపంచాయతీ కార్యదర్శి డ్రైనేజీ కాలువల దగ్గరకు వచ్చి చూసి పరిశీలించి శుభ్రం చేయించే విధానంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ వరహాల లక్ష్మీనరసింహస్వామి ఇక్కడ వెలసి ఉంది. అంటే ఈ ఆలయానికి గొప్ప చరిత్ర ఉంది. అలాంటి గ్రామంలో పనిచేస్తున్న కార్యదర్శి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆయన పై ఆధారపడి ఉన్నప్పటికీ నాకు పట్టింది కాదంటూ మీనమేషాలు లెక్కవేయటం కొసమెరుపు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం కోట్లకు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి, ప్రజలకు ఎలాంటి రోగాలు సోకకుండా పరిశుభ్రత గ్రామాల్లో పాటించి క్లీన్ అండ్ గ్రీన్ గా గ్రామాన్ని అభివృద్ధి సీసీలో రోగాలు సోకకుండా పరిశుభ్రత గ్రామాల్లో పాటించి క్లీన్ అండ్ గ్రీన్‌గా అభివృద్ధి దిశలో అడుగులు వేయించాల్సిన కార్యదర్శి అందుకు వ్యతిరేకంగా డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తాచెదారం పూడిక తీతలు తీయించక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా సూక్ష్మజీవులు గ్రామాల్లో వ్యాపించి పలువురికి ఈ దోమల వల్ల దోమ కాటుకు గురై వ్యాధులకు గురికావల్సి వస్తుందని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశాలు బేకాతర్**

సింగరాయకొండ మండల పరిషత్ డెవలప్మెంట్ మహిళా అధికారి పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యదర్శికి శుభ్రం చేయించే విధానంలో వచ్చిన కథనాలపై స్పందించిన సింగరాయకొండ ఎంపీడీవో వెంటనే పాత సింగరాయకొండ కార్యదర్శికి ఎన్నిసార్లు సివాట్లు పెట్టినా ఆయన మనసులో ఉన్న వైకిరి మారలేదని ఆమె అన్నారు. అంతేగాక శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సంబంధించిన తిరుణాల అయిపోయినప్పటికీ అప్పుడు పూడ్చిన సైడ్ కాలవలు ఈరోజుకి కూడా పూడికతీత తీయించకపోవడం గ్రామపంచాయతీ పరిధిలో చర్చనీయాంశంగా మారింది ఏది ఏమైనప్పటికీ పై విషయం పై జిల్లా కలెక్టర్ గారికి సింగరాయకొండ ఎంపీడీవో గారికి లిఖిత పూర్వకముగా గ్రామస్తులు పలువురు ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో మినరల్ వాటర్ ప్లాంట్ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రజలకు దాహం తీర్చే విధానంలో ఆ ప్లాంట్‌ని రిపేర్ చేయించి ప్రజలకు తాగునీరు అందించే విధానంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా సింగరాయకొండ ఎంపీడీవో పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యదర్శిపై ఎంతవరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. లేదంటే కలెక్టర్‌కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని పలువురు చెప్పుకుంటున్నారు.

# ప్రజా సమస్యలపై వైసీపీకి చిత్తశుద్ధి లేదు

- రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలని చూస్తే తాటతీస్తాం
- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి కూడా పనికిరారంటూ వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారు
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 1)

ప్రజా సమస్యల పట్ల వైసిపికి చిత్తశుద్ధి లేదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని 26 వార్డు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నెహ్రూ నగర్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా ప్రజాస్వామ్యం హత్యకు గురైందంటూ స్పీకర్ పోడియం వద్ద హడావుడి చేసి వెళ్ళటం వారి చేతకానిత నాకు నిదర్శనమన్నారు. అసెంబ్లీలో వారి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలకు అధికారపక్షం అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక పలాయనం చిత్తగించారన్నారు. 11 మందిని గెలిపించిన ఆరుగురు గెలిపించిన రాజకీయ పార్టీకి బాధ్యత ఉంటుందని ప్రతిపక్ష హోదా ఇస్తేనే బాధ్యత కాదని ఆయన అన్నారు. 36 మంది చనిపోయారంటూ దేశ రాజధాని ఢిల్లీలో నానా యాగి చేసిన మాజీ ముఖ్యమంత్రి తమ హయాంలో జరిగిన విధ్వంసకాండకం ఏనాడైనా తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు వచ్చాడా అని ప్రశ్నించారు. వరదలు వచ్చినా ఎవరైనా చనిపోయిన తన చిక్కటి చిరునవ్వుతోనే అభివాదం చేయటం పైశాచిక ఆనందమా అంటూ ప్రజల చర్చించుకుంటు న్నారని అన్నారు. శవాల మీద రాజకీయం చేయటం వైసీపీకి అలవాటని అన్నారు. తునిలో రైలు దహనం వివేకానంద రెడ్డి హత్య కోడి కత్తి కోస్తా ఆంధ్రాలో అల్లర్లు ఇవన్నీ వైసిపి రాజకీయ వికృత క్రీడలో భాగాలని అన్నారు. నియోజకవర్గాల వారీగా కొన్ని సోషల్ మీడియాలను క్రియేట్ చేసుకుని ప్రభుత్వంపై విష ప్రచారాలు నిర్వహించి, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అందుకు నియోజకవర్గాలుగా పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నారని ప్రజల పట్ల ఏమాత్రం అభిమానం ఉన్న అభివృద్ధికి ఆ డబ్బులు ఖర్చు చేయాలన్నారు. విధ్వంసాలు సృష్టించాలని చూస్తే తాట తీస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న వైసీపీ నైజాన్ని ప్రజలు గ్రహించారన్నారు. వైసిపి రాక్షస క్రీడల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఉందని అందుకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే అరాచకం కాదు అభివృద్ధిని కొత్త సిరతో కొత్త చరిత్రను ఎన్డీఏ ప్రభుత్వం లికిస్తుందని ఆయన అన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదాకు కూడా వైసిపి పనికిరాదని విస్పష్టంగా తీర్పు ఇచ్చారని ఆ తీర్పును కాదని తనకు ప్రతిపక్ష హోదా కావాలని అడగటం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. గోదావరి జిల్లాలో వరదలు సంభవిస్తే మంత్రులు ఎమ్మెల్యేలు ఏసీ గదులకు పరిమితం కాకుండా అహర్నిశలు ఆ ప్రాంత ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో మునిగి పోయారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే పనిచేయటమని మా నాయకుడు చెప్పారని మీలాగా ప్రభుత్వం ఉంటే దోచుకోవటం కాదని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు విఘాతం కలిగించేందుకు వైసీపీ నాయకులు కుట్రలు కొనుతున్నారని అందుకు ఉదాహరణ వినుకొండ సంఘటన అని అన్నారు. పరామర్శించేందుకు వచ్చిన శ్రేణులు టిడిపి ఫ్లెక్సీలను చించి వేయటం రెచ్చగొట్టే విధంగా శ్రేణులను ఉసిగొల్పడం ఇందులో భాగమన్నారు. వినుకొండలో ఇద్దరు రౌడీ షీటర్లు పరస్పరం దాడులు చేసుకుని ఒకరు చనిపోతే వారిని పరామర్శించడానికి వెళ్ళటం ప్రజాస్వామ్య వ్యవస్థలో దేని ద్వారా అయితే ప్రజలు ఎన్నుకుంటారు ఆ వ్యవస్థలను అపహాస్యం చేసిన చేసిన వ్యక్తిని పరామర్శించేందుకు 25 లక్షలు ఖర్చులు చేసిన ఈ రెండు సంఘటనలతో జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం విలువ ఉందో అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్యుడు అని అన్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే పత్రికా విలేకరులు ఏర్పాటు చేసిన పుస్తకాలు, బ్యాగులు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్మెర దుర్గారావు, మదర్ సాహెబ్, కుర్రి శివారెడ్డి, మున్నా రాంబాబు యాదవ్, మదిగపు పెద్ద వెంకటరామిరెడ్డి , ఎనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, శ్రీరామ్ మూర్తి, గాజుల గణేష్, షేక్ జానీ, రసూల, గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, శాంతి, శివపార్వతి, మధుబాబు, వలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 1)

టిడిపి హయాంలోనే సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని గిద్దలూరు టిడిపి నాయకులు పాలుగుళ్ళ శ్రీనివాసరెడ్డి (చిన్న శ్రీను) అన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు



నగర పంచాయతీలో ఆగష్టు నెల ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నగర పంచాయతీలో ఒక్కరోజే ఫించన్ల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. గిద్దలూరు పట్టణంలో అధికారులతోపాటు కూటమి నాయకులు ఫించన్ల పంపిణీలో పాల్గొని పండుగవాతావరణం తీసుకుని వచ్చారన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో పాటు అధికారులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపాలిటీ ఇన్చార్జి కమీషనర్ శంకర్ నాయక్, టపావలి, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఆరవ వార్డులో టీడీపీ నాయకులు గర్రె సుబ్బారావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి రామాంజనేయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.